

రాజేంద్ర ఆర్టు ప్రొడక్షన్స్ వారి

విజయం మనదే

—: సాంకేతిక నిపుణులు :—

కథ	రాజేంద్ర ఆర్టు ప్రొడక్షన్స్ యూనిట్
సహాయకులు	బి. అఖిలాండేశ్వరరావు
మాటలు	వీటూరి
పాటలు	దేవులపల్లి కృష్ణశాస్త్రి, వీటూరి,
	డా॥ సి. నారాయణరెడ్డి, కొసరాజు
సంగీతం	పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు
అసోసియేట్	పామర్తి
నేపధ్య గాయకులు	పద్మశ్రీ ఘంటసాల, పి. సుశీల,
	యస్. జానకి
నృత్యం	కె. యస్. రెడ్డి
కూర్పు	జి. డి. జోషి, శివమూర్తి
కళ	కుదరవల్లి నాగేశ్వరరావు
ఛాయ	హెచ్. యస్. వేణు
దుస్తులు	మోకా రామారావు, రహిమాన్
మేకప్	పీతాంబరం, భద్రయ్య, సాంబయ్య
స్టిల్సు	బొనా
పబ్లిసిటీస్	రామారావు (స్టుడియో కేతా)
ప్రొడక్షన్ కంట్రోలర్	జి. కృష్ణమూర్తి
కో-డైరెక్టర్స్	నందమూరి రమేష్,
	వైకుంఠరామశర్మ, బి. ఏ.
స్టుడియో	వాహిని

దర్శకత్వం :
బి. విఠలాచార్య

నిర్మాత :
నందమూరి సాంబశివరావు

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-31 (ఫోన్ : 4062)

విజయం మనదే

—: తారాగణం :—

నటరత్న, పద్మశ్రీ యన్. టి. రామారావు

సత్యనారాయణ, బాలకృష్ణ

ముక్కామల, మిక్కిలినేని

జగ్గారావు, మోదుకూరి సత్యం

గుంటూరు వెంకటేశ్, నల్ల రామమూర్తి

క్రొత్తనటుడు నాగేష్

పద్మశ్రీ బి. సరోజాదేవి, దేవిక

శాంతకుమారి, మీనాకుమారి

బేబి కళ, జ్యోతిలక్ష్మి మొ॥వారు.

డిస్ట్రిబ్యూటర్స్ :

ఆంధ్ర : జయలక్ష్మి పిక్చర్సు

నైజాం : ఉషా ఫిలిమ్సు

సీడెడ్ : నవభారత్ ఫిలిమ్సు

మైసూర్ : కె. సి. యస్. మూవీస్

విజయం మనదే!

కథా సంగ్రహం

రత్నపురి గ్రామం విజేత, విశాలపుర సామ్రాజ్యాల సరిహద్దుల్లో వుంది. ఆ గ్రామంలో నిధి, నిక్షేపాలున్నాయని ప్రతీతి. అందుకే ఆ గ్రామంకోసం రెండు రాజ్యాలవారూ తగువులుపడుతూ వుంటారు. ప్రతిఏడూ పంటల కాలంలో విశాలపుర ప్రభువు నాగేంద్రవర్మ సైనికులువచ్చి, ఆ గ్రామాన్ని కొల్లగొడుతూ వుంటారు. ఆ ఏడు కూడా అలాగేవచ్చిన సైనికుల్ని గ్రామంలోని రైతుయువకుడు ప్రతాప్ ఎదిరించి గ్రామాన్ని కాపాడుతాడు. రత్నపురికి శాశ్వత రక్షణ కల్పించమని విజేతపుర ప్రభువును కోరుకునేందుకు రాచనగరుకు బయలుదేరుతాడు ప్రతాప్. దారిలో విజేతపుర రాకుమారి పద్మినీదేవినీ, ఆమె చెలికత్తెలునూ, నాగేంద్రవర్మ సైనికుల బారినుండి రక్షించి, సురక్షితంగా రాచనగరుకు చేరుస్తాడు – అంతకుముందే విజేతపుర ప్రభువు తన సేనాధిపతి అజయ్‌ని రత్నపురి రక్షణకోసం గ్రామానికి పంపుతాడు. కాని, మార్గమధ్యంలోనే నాగేంద్రవర్మ తంత్రంపన్ని అజయుణ్ణి లోబరచుకుంటాడు. గ్రామం చేరిన అజయ్‌కీ, ప్రతాప్ చెల్లెలు మాధవికీ పరిచయం ఏర్పడుతుంది.

రాజధానిలో ప్రతాప్ తనకు బుల్లెమ్మగా పరిచయమైన పద్మినీదేవిని రోజూ కలుస్తూ వుంటాడు. రాకుమారి అని తెలియక ఆమెను ప్రేమిస్తాడు. పద్మినికూడా ప్రతాప్‌కు మనసిచ్చింది. మహారాజును సందర్శించి, గ్రామం చేరిన ప్రతాప్‌కు మాధవి ప్రేమకథ తెలుస్తుంది. ఆనందంగా అజయ్‌తో మాధవిపెళ్ళి జరిపిస్తాడు ప్రతాప్. మాధవి గర్భవతి అవుతుంది. ఆ విషయం తెలిసిన అజయ్ రాచనగరుకు వెళ్ళిపోతాడు.

రాజశాసనం గురించి తన కుమార్తెకు చెప్పి, విజేతపుర ప్రభువు మరణిస్తాడు. శాసనంతోపాటు రాజ్యాన్నీ, రాకుమారినీ కూడా చేజిక్కించుకుందుకు అజయ్ ప్రయత్నిస్తాడు. మాధవితో నగరంచేరిన ప్రతాప్ ఆమెనొక సత్రంవద్ద నుంచి, తను కోటకు బయలుదేరుతాడు. ఆ విషయం తెలుసుకున్న అజయ్ మాయోపాయంతో ఆమెనొక జలపాతంలోకి త్రోస్తాడు. కోటకు చేరిన ప్రతాప్ తన ప్రియురాలే రాకుమారి పద్మిని అని తెలుసుకుని బాధపడతాడు. అయినా నవనీతంవంటి ఆమె హృదయం గ్రహించి మరింతగా

అనురాగం పెంచుకుంటాడు. అజయ్‌తో తిరిగి సత్రానికి రాగానే చెల్లెలి మరణవార్త తెలుస్తుంది ప్రతాప్‌కి. తను ఆత్మహత్య చేసుకోబోతూండగా పద్మినీదేవి వారించి తననూ, తన దేశాన్నీ దుర్మార్గులనుంచి కాపాడమని అర్థిస్తుంది. రాజశాసనం అజయ్ అపహరిస్తుండగా ఆ సమయంలో అడ్డుపడ్డ ప్రతాప్‌పై నేర్పుగా ఆ నేరం నెడతాడు. ప్రతాప్‌కి ఉరిశిక్ష విధించబడుతుంది. అయితే సమయానికి గ్రామస్తులు వచ్చి అతన్ని విడిపిస్తారు.

రాకుమారిని బంధించి, రాజశాసనం నాగేంద్రవర్మకు అందజెయ్యాలని బయలుదేరుతాడు అజయ్. కాని యుక్తిగా తప్పించుకుని ఆమె ప్రతాప్‌ను చేరుతుంది. ఇద్దరూ కలిసి మాయోపాయంతో అజయ్ వద్దనుండి రాజశాసనం చేజిక్కించుకుంటారు. వారంరోజుల్లో శాసనం తనకు తెచ్చియివ్వకపోతే సర్వనాశనం చేస్తానని అజయ్‌ని హెచ్చరిస్తాడు నాగేంద్రవర్మ.

ఆ స్థితిలో ఇంటికిచేరిన అజయ్‌కి తన తల్లివల్ల రక్షించబడ్డ మాధవి కంటపడుతుంది. మొసలి కన్నీళ్ళతో మాధవిని మంచి చేసుకుని ప్రతాప్ వద్దనుండి రాజశాసనం తీసుకురమ్మని పంపుతాడు అజయ్.

ఒకవంక భర్త — మరొకవంక అన్న —

మాంగల్యానికీ, మమకారానికీ మధ్య నలిగిన మాధవి ఏంచేస్తుంది ?

ఒకవంక మాతృదేశం — మరొకవంక చెల్లెలిపై వాత్సల్యం — ఈ స్థితిలో ప్రతాప్ కర్తవ్యం ఏమిటి ?

రాజశాసనం ఎవరికి దక్కుతుంది ?

అంతిమ విజయం ఎవరికి లభిస్తుంది ?

పై సమస్యలకు సమాధానం

"విజయం మనదే" చూసి తెలుసుకోండి !

*

పాటలు

★

రచన : పాట 1

పాడినవారు : ఘంటసాల, యస్. జానకి అండ్ కోరస్

అతడు : ఓహో ఓహో హో రైతన్నా
ఈ విజయం నీదన్నా నీవు పట్టిందంతా
బంగారంరా భళిరా రంగన్నా ఓ రంగన్నా
నడుంకట్టి నువ్వు నిలబడితే నవధాన్యాలే పండునురా

ఆమె : నారుపోసినా నీరుపోసినా
పుడమిన సిరులే పొంగునురా

అతడు : ఓహో నీవు చేపట్టిన నాగలి తీర్చును దేశం ఆకలి

ఆమె : కుబేరులైనా కుచేలురైనా నీకే దాసులు కావాలి
తలలు వంచి రావాలి ॥ఓహో॥

అతడు : శ్రామికజీవుల సంపదదోచే వంచకపరులే పోవాలి

ఆమె : పదుగురు కలసి పరిశ్రమించే మంచిరోజులే రావాలి

అతడు : ఓహో భూమీ నీరూ గాలి అందరికీ చెందాలి
మానవులంతా సమానులంటూ

ఇద్దరు : మనమే జగతికి చాటాలి

అతడు : విజయం మనదే కావాలి ॥ఓహో రైతన్నా॥

రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాట 2

పాడినవారు : యస్. జానకి

సన్నజాజి పూలుబెట్టి
వన్నె వన్నె చీరగట్టి
చిన్నారి చిలకలాగ
చేనుగట్టున పోతుంటే అరె హాయ్
ఎవ్వరో పిలిచినట్టుంటుంది
ఎందుకో గుండె ఝల్లుమంటుంది

గాలితోనె పరుగుదీసే
గారాలా లేగదూడ
మోరదూసి చేరదీసి
ముద్దాడుతూ పోతుంటే
హ హ హ హ (పురుష కంఠం)
ఎవ్వరో నవ్వినట్టుంటుంది
ఎందుకో గుండె ఝల్లుమంటుంది
ఓపలేని దోరవయసు
ఉయ్యాలా వూగుతుంటే
ఆహా, హా, ఆహ
జారిపోయే పైటచెంగు
సర్దుకుంటూ సాగుతుంటే, ఓయమ్మా
ఎవ్వరో చూసినట్టుంటుంది
ఎందుకో గుండె ఝల్లుమంటుంది
నీకైనా సందేహాడా – నీలాటి రేవుకాడా
నీటిలోన నీలిమబ్బు నీడచూసి ఆడుతుంటే
ఎవ్వరో నిలిచినట్టుంటుంది
ఎందుకో గుండె ఝల్లుమంటుంది

రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాట 3

పాడినవారు : ఘంటసాల, పి. సుశీల

అతడు : ఓ దేవి ఏమి కన్నులు నీవి
కలకల నవ్వే కలువలు అవి
కాముని పున్నమి చలువలు ॥ఓ దేవి॥

ఆమె : వాడిపోయే వీడిపోయే
కొలనులోని కలువపూలు నా నయనాలా
చాలు ... చాలు ... చాలూ ... ॥ఓ దేవి॥

అతడు : ఏమని అందును ఎర్రని పెదవుల అందాలు
అవి ఎంతో వింతగ మెరిసే నున్నని పగడాలు

ఆమె : రూపమేకాని రుచియేలేని పగడాలు
తేనియలూరే తీయని పెదవికి సరిరావు సరిరావు
చాలు ... చాలు ... చాలూ ... ॥ఓదేవి॥

అతడు : కులుకుల నడకల కలహంసలు కదనాడెనా
నల్లని జడలో నాగులు వూగిసలాడెనా
దివికీ, భువికి వంతెన వేసెను నీసొగసు

ఆమె : అల్లరిపిల్లకు కళ్లెంవేసెను నీ మనస్స నీ మనస్సు
చాలు ... చాలు ... చాలూ ...

అతడు : ఓదేవి ఏమి సొగసులు నీవి

ఆమె : ఓరాజా! రసికతా రతిరాజా

రచన : దేవులపల్లి కృష్ణశాస్త్రి పాట 4

పాడినవారు : ఘంటసాల - కోరస్

అతడు : శ్రీరస్తు చిన్నారి నా చెల్లెలికి
చిరాయురస్తు వరాల మా తల్లికి

అందరూ : కొంచెం కొంచెం బిడియాలు
పొంచి పొంచి సరదాలు
మా మంచి పెళ్ళికూతురికి
మగనింటికిపోయే తొందరలు ॥శ్రీరస్తు॥

అతడు : కనదోయి కాటుక తీర్చి కస్తూరి తిలకం దిద్ది
కన్నీటి తెరలోనుంచే, కళ్యాణమూర్తిని చూసి
ఆమూర్తి నాలో దాచి ॥కొంచెం॥
ఆకంటనీరు రాకూడదు ఈగుండె చెదిరిపోకూడదు
ఈజంట కలిసి వెళ్ళేవరకు, నాచెల్లివెంట వుండాలని
వెంట వెంట వుండాలని ॥కొంచెం॥
పుట్టినింట మహారాణి యని
మెట్టినింట యువరాణి యని
ఒట్టువేసి చెయిలో చెయివేసి
అత్తచేత వుంచాలని, అతనివెంట పంపాలని ॥కొంచెం॥

రచన : కొసరాజు పాట 5

పాడినవారు : ఘంటసాల, పి. సుశీల అండ్ కోరస్

అతడు : హెూయ్ హెూయ్ హెూయ్ హెూయ్ హెూయ్ గారడి
తంజావూరు గారడి తమాషైన గారడి - సవ్వాల్

ఆమె : బలె బలె బలె బలె బలె గారడి
గోలుకొండ గారడి గుమ్మెత్తించే గారడి - సవ్వాల్

అతడు : గారడి గారడి బలే బలే గారడి
తంజావూరు గారడి తమాషైన గారడి
చిటికెలోన చిత్తుజేసే చెయితిరిగిన గారడి

అందరూ : లబకుజనా, లబకుజనా, లబకు లబకు జంఝుణా - సవ్వాల్

ఆమె : మాటలతో మచ్చుజల్లి మజాచేసే గారడి

అతడు : టక్కుటమారం గారడి కంతిరి బింతిరి గారడి
మస్కావేసే గారడి మంచినిచేసే గారడి

ఆమె : ఒయ్యారంగా అడుగులు వేసే ఒంపులు సొంపులు కుప్పలుబోసీ
చూపులతో కైపుచేసే షోకైన గారడీ ॥గారడి గారడి॥

అతడు : మామిడిచెట్టును

అందరూ : మొలిపిస్తాం

అతడు : తియ్యని కాయలు

అందరూ : తినిపిస్తాం

ఆమె : మనిషిని బుట్టలో

అందరూ : పెట్టేస్తాం

ఆమె : మాయంచేసి

అందరూ : చూపిస్తాం

ఆమె : అంబ పలుకు, జగదంబ పలుకు

అతడు : అయ్య పలుకు, సాంబయ్య పలుకు - పలుకూ

ఆమె : పలుకూ

అతడు : పలుకూ

రచన : వీటూరి　　　　　　　　　　పాట 6

పాడినవారు : యస్. జానకి

ఏలుకోరా వీరాధివీర
కళాచతుర కదనధీర కామినీ మనోహర　　॥ఏలు॥
భోగాలపదవి భూరమణి పెదవి నీకే అందెనురా
నీ యోగం నిండెనురా - నీ పుణ్యం పండెనురా
ఈనాటితో నీ జీవితం తరియించుపోవురా　　॥ఏలు॥
ఈ సిరుల సొగసు ఒక యింద్రధనస్సు
భ్రమవీడి చెరియించరా
ఈ రాజకీయం ఒక అగ్నివలయం
పరికించి పాలించరా
నీ స్వార్థం వీడాలి - నీ ప్రజలే పొగడాలి
జగమందున నీ పాలనా కలకాలం నిలుచునురా　　॥ఏలు॥

— శుభం —



—: సాంకేతిక నిపుణులు :—

కథ	రాజేంద్ర ఆర్టు ప్రొడక్షన్స్ యూనిట్
సహాయకులు	బి. అఖిలాండేశ్వరరావు
మాటలు	వీటూరి
పాటలు	దేవులపల్లి కృష్ణశాస్త్రి, వీటూరి, డా॥ సి. నారాయణరెడ్డి, కొసరాజు
సంగీతం	పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు
అసోసియేట్	పామర్తి
నేపథ్య గాయకులు	పద్మశ్రీ ఘంటసాల, పి. సుశీల, యస్. జానకి
నృత్యం	కె. యస్. రెడ్డి
కూర్పు	జి. డి. జోషి, శివమూర్తి
కళ	కుదరవల్లి నాగేశ్వరరావు
ఛాయ	హెచ్. యస్. వేణు
దుస్తులు	మోకా రామారావు, రహిమాన్
మేకప్	పీతాంబరం, భద్రయ్య, సాంబయ్య
స్టిల్సు	బౌనా
పబ్లిసిటీస్	రామారావు (స్టుడియో కేతా)
ప్రొడక్షన్ కంట్రోలర్	జి. కృష్ణమూర్తి
కో-డైరెక్టర్స్	నందమూరి రమేష్, వైకుంఠరామశర్మ, బి. ఏ.
స్టుడియో	వాహిని

దర్శకత్వం :
బి. విఠలాచార్య

నిర్మాత :
నందమూరి సాంబశివరావు

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-3 (ఫోన్ : 4062)

రచన : వీటూరి పాట 6

పాడినవారు : యస్. జానకి

ఏలుకోరా వీరాధివీర
కళాచతుర కదనధీర కామినీ మనోహర ॥ఏలు॥
భోగాలపదవి భూరమణి పెదవి నీకే అందెనురా
నీ యోగం నిండెనురా - నీ పుణ్యం పండెనురా
ఈనాటితో నీ జీవితం తరియించుపోవురా ॥ఏలు॥
ఈ సిరుల సొగసు ఒక యింద్రధనస్సు
భ్రమవీడి చెరియించరా
ఈ రాజకీయం ఒక అగ్నివలయం
పరికించి పాలించరా
నీ స్వార్ధం వీడాలి - నీ ప్రజలే పొగడాలి
జగమందున నీ పాలనా కలకాలం నిలుచునురా ॥ఏలు॥

— శుభం —

